విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రీబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక

అనంతపురం
శ్రీ సత్యసాయి 5
ఆదివారం 24 ఆగష్టు 2025



# ధర్మవరం లో మౌలిక వసతుల అభివృద్ధికి శ్రీకారం మంత్రి సత్య కుమార్ యాదవ్

- ధర్మవరం రామ్‌నగర్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి శంకుస్థాపన చేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్.
- అమరావతి రాజధానిపై తప్పుడు ప్రచారాలను ఖండించిన మంత్రి సత్యకుమార్ యాదవ్
- దేశంలో ఏకైక మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ధర్మవరానికే - మంత్రి సత్యకుమార్ యాదవ్.
- "ధర్మవరం అభివృద్ధి దిశగా - ప్రజల సౌకర్యమే ప్రాధాన్యం"
- "ఉపాధి, సదుపాయాలు, అభివృద్ధి - మూడు లక్ష్యాలపై ధర్మవరం ముందుకు"
- "ఆధునిక సౌకర్యాలతో ధర్మవరం - ప్రతి కుటుంబానికి మెరుగైన భవిష్యత్తు"
- "పార్కులు, రోడ్లు, నీటి ప్రాజెక్టులు - ధర్మవరం అభివృద్ధి కొత్త అధ్యాయం"



ధర్మవరం, ఆగష్టు 23(అనంత ప్రభ)
ధర్మవరం పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం రామ్‌నగర్ ప్రాంతంలో వివిధ అభివృద్ధి పనులకు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, తో కలసి శంకుస్థాపన చేశారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం 15వ ఆర్థిక సంఘం నిధులతో, సుమారు ₹122.87 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే ఈ పనుల్లో రోడ్ల నిర్మాణం, డ్రైన్ల ఏర్పాటు, తాగునీటి పైప్‌లైన్ అమరిక, వాకింగ్ ట్రాక్ నిర్మాణం వంటి ప్రధాన అంశాలు ఉన్నాయి. అలాగే అమృత్ 2.0 మరియు అమృత్ ఫేజ్–%××% పథకాల కింద కోట్ల రూపాయలతో పెద్ద స్థాయి తాగునీటి నిల్వ ట్యాంకులు కూడా నిర్మాణ దశలో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రసంగిస్తూ రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పైప్‌లైన్ వంటి మౌలిక సదుపాయాలు ప్రజల దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయి. పట్టణ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించి, 15వ ఆర్థిక సంఘం నిధులు, అమృత్ పథకాలు మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులను వినియోగిస్తూ రామ్‌నగర్ సహా మొత్తం ధర్మవరం పట్టణంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గతంలో పట్టణంలో కబ్జాకు గురైన ప్రదేశాలను గుర్తించి, వాటిని తిరిగి స్వాధీనం చేసుకొని పార్కులు, వాకింగ్ ట్రాక్లు ఏర్పాటు చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు, వృద్ధులు సాయంత్రం సేదతీరడానికి పార్కులు అందుబాటులోకి రావడం వల్ల ధర్మవరం పట్టణ వాతావరణం మరింత అందంగా మారుతుంది. అదనంగా, ధర్మవరం మార్కెట్ యార్డ్ పరిధిలో ఏర్పాటు చేయనున్న మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్కు సంబంధించిన స్థలాన్ని వ్యవసాయ శాఖ నుండి జౌళి శాఖకు ఇప్పటికే బదిలీ చేశాము. త్వరలోనే ఢిల్లీ నుండి ఒక ప్రత్యేక బృందం వచ్చి ఆ స్థలాన్ని పరిశీలించి, టెండర్లు పిలవడం జరుగుతుంది. ఈ ప్రాజెక్ట్ వల్ల 22,000 మందికి ఉపాధి కలిగే అవకాశం ఉంది. దేశంలో ఈ ఏడాది మంజూరైన ఏకైక హ్యాండ్లూమ్ క్లస్టర్ ధర్మవరంకు చెందినదే కావడం గర్వకారణం. గతంలో ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే ధర్మవరం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టకపోవడం వల్ల పట్టణం అభివృద్ధి అవకాశాలు కోల్పోయింది. ఇప్పుడేమైతే జరుగుతోందో, అది ప్రజల శ్రేయస్సు కోసం. కానీ కొంతమంది రాజకీయ నాయకులు ప్రజల సమస్యలు పక్కనబెట్టి తప్పుడు ప్రచారాలు చేయడం దురదృష్టకరం. అమరావతి రాజధాని ప్రాజెక్ట్‌పై తప్పుడు వ్యాఖ్యలు చేస్తూ, అక్కడ నీరు నిల్వ అవుతుందంటూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. అలాగే, పెన్షన్ల విషయానికొస్తే, గతంలో అనేక నకిలీ పెన్షన్లు ఇవ్వబడిన విషయం బయటపడింది. ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికి రీ–వెరిఫికేషన్ చేసి, ఎలాంటి అన్యాయం జరగకుండా పెన్షన్ అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ధర్మవరం పట్టణంలో ఎవరూ అన్యాయం అనుభవించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మవరం పట్టణ ప్రజలకు నూతన అభివృద్ధి పనులు సమయానికి పూర్తి చేసి, శుభ్రమైన వాతావరణం, మెరుగైన మౌలిక సదుపాయాలు మరియు ఉపాధి అవకాశాలు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఈ.ఈ. సాయి కృష్ణ, డి.డి. వీరేష్, ప్రభుదాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయభాస్కర్, సచివాలయం సిబ్బంది, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు జింకా రామాంజనేయులు, బిజెపి జిల్లా కార్యదర్శి డోల రాజారెడ్డి, టిడిపి నాయకులు సందా రాఘవ, టిడిపి వార్డు ఇంచార్జ్ కేతా శ్రీనివాస్, శ్యామ రావు, మైనార్టీ నాయకులు నబిరసూల్, పోతుకుంట రాజు, జింకా పురుషోత్తం, జనసేన నాయకుల బెస్త శ్రీనివాసులు, మహాలక్ష్మి, రాధమ్మ, వరలక్ష్మి, విజయలక్ష్మి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బిఎస్ఎన్ఎల్ అందిస్తున్న సరికొత్త (ట్రిపుల్ ప్లే) ఫైబర్ టీవీ బేసిక్ ప్లాన్




అనంత, ఆగష్టు 23 (అనంత ప్రభ)
రాష్ట్ర బిఎస్ఎన్ఎల్ టెలికాం సర్కిల్లో జిల్లాలలోని కేబుల్ ఆపరేటర్ అనుసరించి భారత సంచార్ నిగమ్ లిమిటెడ్ వినియోగదారుల కోసం కేవలం 400 రూపాయల తక్కువ ధరకే మెరుగైన సేవలను అందించడానికి ట్రిపుల్ ప్లే (ఎఫ్ టిటిహెచ్ ) ఫైబర్ టీవీ బేసిక్ ప్లాన్ ప్రారంభించింది. దాంతో ఈ ప్లాన్ లో 20 మెగా బిట్స్ ఫర్ సెకండ్ వేగంతో (స్పీడ్) అపరమిత ఇంటర్నెట్, అపరమిత వాయిస్ కాల్స్ మరియు 400 ఫ్రీ చానల్స్ తో పాటు దాదాపు అన్ని తెలుగు పే చానల్స్ లను (44 ఛానేలను) వీక్షించవచ్చని ఈ ప్లాన్ లో 9 ఓటీటీలు కూడా ఉన్నాయి. లోకల్ కేబుల్ ఆపరేటర్లు బిఎస్ఎన్ఎల్ లో (టీ ఐ పి) గా నమోదు చేసుకుని ఇప్పటికే ఉన్న (ఏపీఎస్ ఎఫ్ ఎల్ )కస్టమర్లను బిఎస్ఎన్ఎల్ కి మా–ర్చువచ్చు. మరియు కొత్త ఫైబర్ కనెక్షన్లను కూడా అందించవచ్చు. ఆసక్తిగల లోకల్ కేబుల్ ఆపరేటర్లు అనంతపురం, ధర్మవరం, పుట్టపర్తి, హిందూపూర్, కదిరి, గుంతకల్లు,రాయదుర్గం, మరియు తాడిపత్రి పట్టణాలలో తమకు సమీపంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ డివిజన్ కార్యాలయం లేదా అనంతపురంలో ఉన్న పిజిఎం కార్యాలయాన్ని సంప్రదించగలరని కేబుల్ ఆపరేటర్ల సౌకర్యార్థం నేటి నుండి పైన తెలిపిన డివిజనల్ కార్యాలయాలలో (టీ ఐ పి/ ఎల్ సి ఓ మేళా నిర్వహించడం జరుగుతోందని లోకల్ కేబుల్ ఆపరేటర్స్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా అనంతపురం ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ టెలికాం షేక్ ముజీబ్ తెలిపారు.

## స్వచ్ఛ శ్రీసత్యసాయి జిల్లా గా తీర్చిదిద్దండి - జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్





పుట్టపర్తి, ఆగష్టు 23 (అనంత ప్రభ)
శనివారం పుట్టపర్తి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక సత్యమ్మ గుడి సమీపంలో ఉన్న హనుమాన్ సర్కిల్ వద్ద జిల్లా కలెక్టర్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ సత్యమ్మ గుడి, హనుమాన్ సర్కిల్, మున్సిపల్ కార్యాలయం మీదుగా చిత్రావతి రోడ్డు సర్కిల్ వరకు కొనసాగింది.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాను స్వచ్ఛ శ్రీ సత్యసాయి జిల్లాగా తీర్చిదిద్దాలని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలని అన్నారు. తమ వంతు కృషిగా శ్రమదానం చేసి పరిశుభ్ర శ్రీ సత్యసాయి జిల్లా తో పాటు పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉండాలని సూచించారు.

వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమస్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై మన చుట్టుపక్కల ఉన్న వారికి ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటిలో తాగునీటి నిల్వలు శుభ్రంగా ఉంచాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్ణీత ప్రదేశాల్లో వేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే గ్రామాలు, పట్టణాలలోని కాలువలు, డ్రైనేజీలు శుభ్రంగా ఉంచడం, పాఠశాలలు, ఆఫీసులు, మార్కెట్లు పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యం బాగుంటుందని గుర్తు చేశారు. అందరి భాగస్వామ్యంతోనే "స్వచ్ఛ శ్రీసత్యసాయి %–% స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్" లక్ష్యం సాకారం అవుతుందని పిలుపునిచ్చారు.
అనంతరం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా మానవహారం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అందరిచేత ప్రతిజ్ఞను చేయించారు.
ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి డా. సుబ్బదాసు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి రెడ్డి బాలాజీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రామ్, తాసిల్దారు కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు

## "ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర పాటించాలి" డి యం హెచ్ ఓ డాక్టర్.ఈ.బి.దేవి



అనంతపురం, ఆగష్టు 23 (అనంత ప్రభ)
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా కార్యాలయం ఆవరణం నందు స్వచ్ఛ ఆంధ్ర "కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ ఈ బి దేవి తమ కార్యాలయ సిబ్బందితో కలిసి కార్యాలయం ఆవరణం ప్రాంతాన్ని శుభ్రపరచడం తో పాటు మొక్కలు నాటడం జరిగింది,
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అలాగే ఆసుపత్రి ఆవరణం లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టాలని సూచించారు ప్రతి ఒక్కరికి వారు నివసించే ప్రాంతంలో మరియు వారు పనిచేసే ప్రాంతంలో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడానికి అవకాశం ఉంటుందని, ఆరోగ్యమే మహాభాగ్యమని కావున ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియపరిచారు, అలాగే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో బాధ్యతగా పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు.
ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, మలేరియా అధికారి ఓబులు ,డా నరేంద్రరెడ్డి , హెచ్ ఈ ఈ ఓ నాగరాజు ,డెమో త్యాగరాజ్ ,ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ ,పి యం ఓ నాగన్న ,బలరాంరెడ్డి,ఎన్ హెచ్ ఎం కిషోర్ ,సురేష్ ,ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపింది మంత్రి సత్యకుమార్ యాదవ్.



ధర్మవరం, ఆగష్టు 23(అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం ఉదయం ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కూటమి నాయకులు, బీజేపీ కార్యకర్తలు, ప్రజలతో కలిసి మమేకమయ్యారు. ప్రజలను ఆప్యాయంగా పలకరించిన మంత్రి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల యోగక్షేమాలను నేరుగా తెలుసుకోవడం నాకు ఎల్లప్పుడూ సంతోషాన్ని కలిగిస్తుంది అని మంత్రి పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా మంత్రి స్థానిక ప్రజలతో, నాయకులు, కార్యకర్తలతో కలిసి టీ తాగారు. అనంతరం శ్రీశక్తి పథకం ద్వారా ప్రయాణిస్తున్న మహిళలు, పాఠశాల, కళాశాలల విద్యార్థినులతో మమేకమయ్యారు. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం తమ జీవితాల్లో ఎలా మార్పు తెచ్చిందనే విషయాన్ని మహిళలు మంత్రి తో పంచుకున్నారు. శ్రీశక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం అందించడం వల్ల మా జీవన విధానం చాలా సులభతరం అయింది. ఇది మా కుటుంబ ఆర్థిక పరిస్థితికి ఉపశమనం కలిగించడమే కాకుండా, మా పిల్లల చదువుకు కూడా ఎంతో తోడ్పడుతోంది. ఈ సదుపాయం కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వం మరియు మంత్రి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విద్యార్థులు తమ చదువులో ఈ పథకం ఎంతగానో సహకరిస్తోందని పేర్కొన్నారు. తర్వాత మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న పరిశుభ్రత మరియు శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ ని అడిగి, శానిటేషన్ పనులు సక్రమంగా జరుగుతున్నాయా? ఎలాంటి లోపాలు ఉన్నాయా? అని వివరాలు తెలుసుకున్నారు. అవసరమైతే వెంటనే సరిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ మోతిలాల్ నాయక్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ మండలం అధ్యక్షులు చంద్ర, జిల్లా కార్యదర్శి డోల రాజారెడ్డి, శ్యామ్ రావు, ఎర్రజోడు లోకేష్, పోతుకుంట రాజు, గంగాధర, చిన్న లింగమయ్య, చిట్టా రమణ, తదితరులు పాల్గొన్నారు

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్




ధర్మవరం, ఆగష్టు 23 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం ధర్మవరం పట్టణంలోని కొత్తపేట ప్రభుత్వ మున్సిపల్ హైస్కూల్ లో నిర్వహించిన స్వర్ణాంధ్ర %–% స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కి స్థానిక ప్రజాప్రతినిధులు, బీజేపీ కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో విద్యార్థులకు స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కలిగించేందుకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ....:... పరిశుభ్రమైన పరిసరాలు సమాజ అభివృద్ధికి బాటలు వేస్తాయి. చిన్నప్పటి నుంచే విద్యార్థులు శుభ్రత, పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించుకోవాలి. పిల్లల్లో పెరిగే ఈ చైతన్యం భవిష్యత్తులో సమాజానికి, దేశానికి ఎంతో మేలు చేస్తుంది. అందరం కలిసికట్టుగా స్వచ్ఛాంధ్ర లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలి, అని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛత, ప్లాస్టిక్ వ్యతిరేకత, పునరావాస పద్ధతులు వంటి అంశాలపై సందేశాత్మక పోస్టర్లను ప్రదర్శించి, సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థుల ప్రతిభను మంత్రి అభినందిస్తూ, చిన్న వయసులోనే సామాజిక బాధ్యతాభావం పెంపొందించుకునేలా పా–ఠశాలలు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, పాఠశాల హెడ్మాస్టర్ రాంప్రసాద్, పిడి అశ్విని, ప్రేమ బాయి, ప్రవీణ, ఇన్చార్జి విజయలక్ష్మి, ఆంజనేయులు, మున్సిపల్ అధికారులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, బిల్లే శ్రీనివాసులు, సందా రాఘవ, ఎన్డీఏ కూటమి స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## రావులుడికి గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం




యాడికి, ఆగష్టు 23(అనంత ప్రభ)

పెద్దవడుగూరు మండలం రావులుడికి గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రావులుడికి పంచాయతీ అధికారి బెన్ని బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలతో కలిసి గ్రామ సచివాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి సర్కిల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారి బెన్ని బాబు మాట్లాడుతూ ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగసా–్వములు కావాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## తహసిల్దార్ కార్యాలయానికి విద్యుత్ మోటార్ వితరణ



యాడికి, ఆగష్టు 23 (అనంత ప్రభ)

టిడిపి సీనియర్ నాయకుడు, వేములపాడు సింగిల్ విండో చైర్మన్ జి నాగమునిరెడ్డి 15000 రూపాయలు విలువ చేసే విద్యుత్ మోటార్ ను శనివారం యాడికి తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రతాపరెడ్డికి అందజేశారు. కార్యాలయంలో గతంలోని విద్యుత్ మోటారు మరమ్మతులకు గురై ఇబ్బంది పడే వారని, సమస్యను తెలుసుకున్న నాగమునిరెడ్డి తన వంతు సహకారంగా కొత్త విద్యుత్ మోటర్ ను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు నీలకంఠరెడ్డి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## దివ్యాంగుల పింఛన్ల రద్దు దుర్మార్గం : సీపీఎం



గుంతకల్లు, ఆగష్టు 23 (అనంత ప్రభ)

సొంత పనులు కూడా చేసుకోలేని అసహాయుల పింఛన్లను రద్దు చేయడం దుర్మార్గమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.శ్రీనివాసులు ధ్వజమెత్తారు. రీ వెరిఫికేషన్ పేరిట అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ దివ్యాంగులతో కలసి శుక్రవారం మున్సిపల్ ఆఫీసు ఎదుట ప్రధాన రహదారిపై సీపీఎం నాయకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శ్రీనివాసులు మాట్లాడుతూ.. దివ్యాంగులపై కూటమి ప్రభుత్వానికి కనికరం లేదని మండిపడ్డారు. ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు ఇలాంటి కుట్రలకు తెరలేపడం తగదని, తొలగించిన పింఛన్లను వెంటనే పునరుద్ధరించకపోతే మున్సిపల్ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి మారుతి, నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం



అనంతపురం, ఆగష్టు 23 (అనంత ప్రభ)

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ , ఎక్స్‌పర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామిక వేత్తలను అన్ని రకాలుగా అన్ని శాఖల వారు ప్రోత్సహించాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను జారీ చేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టాండప్ ఇండియా పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి విరివిగా రుణాలు మంజూరు చేయాలని ఎల్డీఎంను ఆదేశించారు. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభమైన సందర్భంగా జిల్లా స్కిల్ డెలప్‌మెంట్ అధికారి ప్రతాప్‌రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాల అనుమతుల కోసం వెబ్ సైట్



యాడికి, ఆగష్టు 23(అనంత ప్రభ)

వినాయక ఉత్సవాల మండపాల నిర్వహకులు సింగిల్ విండో విధానం ద్వారా ఆన్లైన్లో అనుమతులు పొందేందుకు వీలుగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ganeshutsav.net అనే వెబ్ సైట్ ను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు యాడికి సీఐ ఈరన్న తెలిపారు. వినాయక ఉత్సవ మండప నిర్వాహకులు ఆన్లైన్లో తమ తమ వివరాలను నమోదు చేసుకొని ఎన్ ఓ సి ( నిరభ్యంతర పత్రం ) పొందవచ్చు అన్నారు. అనువ–ుతుల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వెంటనే సంబంధిత పోలీస్ అధికారి మండపాలు ఏర్పాటు చేసే ప్రాంతాలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా ఉన్న వినాయక ఉత్సవ మండపాలకు క్యూఆర్ కోడ్ తో కూడిన ఎన్‌ఓసి జారీ చేస్తారని, బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసే వినాయక ఉత్సవ మండపాలకు మాత్రమే ఈ అనుమతులు అవసరమని, ఈ సేవలు పూర్తిగా ఉచితం అని ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు, ఈ ఆన్లైన్ వ్యవస్థ ఉత్సవాలను సురక్షితంగా పారదర్శకంగా నిర్వహించడానికి ఉద్దేశించబడినదని కావున ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు

## సీపీఐ అగ్రనేత కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి మృతికి ఘన నివాళి



యాడికి, ఆగష్టు 23(అనంత ప్రభ)

సీపీఐ అగ్రనేత, మాజీ ఎంపీ కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి హైదరాబాదులో శుక్రవారం రాత్రి చికిత్స పొందుతూ అస్తమించారు. యాడికి మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో శనివారం యాడికి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఎర్రజెండా ముద్దుబిడ్డ విద్యార్థి, యువజన, నిరుపేద, బడుగు బలహీన వర్గాల, కర్షక ఉద్యమ నిర్మాత, అలుపెరుగని పోరాట నాయకులని, ఆయన 1998, 2004లో పార్లమెంటు సభ్యులుగా అనేక పార్లమెంటు కమిటీలలో సభ్యులుగా ఉన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుళాయి రెడ్డి, సిపిఐ నాయకులు రసూల్, రామయ్య, రంగస్వామి, వెంకటస్వామి, పుట్లూరు నరసింహులు, సుబ్బారావు, మాబూ రఫీ, షేక్షావలి, రమేష్, చైతన్య, శివ తదితరులు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత






యాడికి, ఆగష్టు 23(అనంత ప్రభ)

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని యాడికి మండల అధికారులు తెలిపారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాన్ని యాడికి తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, ఎంపీడీవో వీర్రాజు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది యాడికి మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బంది గ్రామ ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో, ఇన్చార్జి పంచాయతీ అధికారి శశికళ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలను ప్రజలకు వివరిస్తూ, మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అందరూ ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవర–ణలో వైద్య, అంగన్వాడి సిబ్బందితో కలిసి పరిసరాలను శుభ్రం చేసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నాటిన మొక్కలకు ప్రతిరోజు నీరు పోసి సంరక్షించాలని విద్యార్థులకు తెలియజేశ–ారు. అనంతరం డంపింగ్ యార్డ్ సమీపంలో సచివాలయ సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, గండికోట లక్ష్మణ్, ఐదవ మరియు మూడవ సచివాలయం పంచాయతీ సెక్రెటరీలు శోభారాణి, వీణ, అంగన్వాడి సిబ్బంది మహాలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఆయిల్ ఫామ్ మొక్కల సాగుతో రైతు కు అధిక దిగుబడులు



కూడేరు, ఆగష్టు 23 (అనంత ప్రభ)

కూడేరు మండల వ్యాప్తంగా రైతులకు అధిక దిగుబడులు పెంచే దిశగా రైతులకు ప్రభుత్వం సాహయ సహకారాలను అందిస్తోందనీ రైతులకు ఎటువంటి ఖర్చు లేకుండా ఆయిల్ పామ్ మొక్కలను ప్రభుత్వ ఉచితంగా పంపిణీ చేస్తుండడంతో మండల వ్యాప్తంగా 173 హెక్టార్లలో అంటే దాదాపు 432 ఎకరాలలో రైతుల ఆయిల్ మొక్కలను సాగు చేస్తున్నారని ఆసక్తి గల రైతులు ఆయిల్ ఫామ్ మొక్కలను సాగు చేసినట్లయితే ప్రభుత్వం కల్టివేషన్ కోసం రైతులకు 5200 రూపాయలను మరియు ఆయిల్ ఫామ్ సాగులో అంతర్ పంట సాగు చేస్తే మరో 5200 రూపాయలును మొత్తం 10400 రూ–పాయలను మొక్కల సంరక్షణ కోసం దాదాపు నాలుగు సంవత్సరాలు పాటు ప్రభుత్వమే ఉచితంగా రైతుకు అందించడం జరుగుతుందని ఆయిల్ ఫామ్ మొక్కలను సాగు చేసిన మూడు సంవత్సరలకే క్రాప్ మొదలవుతుందని దాదాపు 40 సంవత్సరాలు పాటు జీవితకాలం ఉంటుందని 3 వ సంవత్సరం క్రాఫ్ మొదలైనప్పుడు నుండి ఒక మొక్క కు దాదాపు 8 నుండి 24 గెలలు వచ్చే అవకాశం ఉందని ఒక గెల 20 కేజీల నుండి 40 కేజీల బరువు వస్తుందని మార్కెట్లో ఒక టన్ను ధర 21000 గా ఉంటుందని ఆయిల్ ఫామ్ గెలల నుండి ఆయిల్ ప్రాసెసింగ్ చేయడంతో నిరంతరం మార్కెట్లో మంచి డిమాండ్ ధర ఉంటుందని రైతు ఎటువంటి పరిస్థితుల్లో కూడా నష్టపోయే ప్రమాదం ఉండదని మండలంలోని ఆసక్తిగల రైతులు ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత ఆయిల్ ఫామ్ మొక్కలను సద్వినియోగం చేసుకోవాలని రవికుమార్ తెలియజేశారు.

## శింగనమల మండలం శింగనమల క్రాస్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన రామ్ చరణ్



అనంతపురం, ఆగష్టు 23 (అనంత ప్రభ)

శింగనమల క్రాస్ లో ప్రతి శనివారం ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రామ్ చరణ్ యాదవ్ తెలిపారు అలానే ఈ శనివారం ఋషి శృంగ మహాముని భక్తులు సోదరపల్లి గ్రామానికి చెందిన ఈడిగ కృష్ణమోహన్ వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేయించారు అనంతరం ఈడిగ కృష్ణమోహన్ కుటుంబ సభ్యులతో కలిసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు అలాగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినట్టు తెలిపారు అలానే స్వామి వారి భక్తుడైన ఈడిగ కృష్ణమోహన్ కి వారి కుటుంబ సభ్యులు భక్తులు సమక్షంలో సన్మానం చేశారు అలాగే స్వామివారి జ్ఞాపకార్థం స్వామి వారి చిత్రపటం అందజేశారు ప్రతి శనివారము ఈ అన్నదాన కార్యక్రమానికి కూరగాయలు అందజేస్తున్న గోవిందరాయన పేట గ్రామానికి చెందిన ఏకుల ఆదికి ప్రత్యేకత కృతజ్ఞతలు తెలిపారు అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న వారు ఆటో రుషింగమయ్య నగేష్ ఆది పెద్దన్న శివపురం గ్రామస్తులు పత్రా తిరుపతయ్య , రాముడు, పత్ర ప్రసాదు, నారాయణస్వామి, వడ్డే ఆదినారాయణ, రవి, బండమీద పల్లి జయరాము , గురు స్వామి, రమణయ్య యాదవ్, సింగనమల శంకర,బెస్త రామంజి, బెస్త సంజీవులు, గంగరాజు, శేషు, అనంతపురం సింగనమల నియోజకవర్గం మండల గ్రామస్తులు భక్తాదులకు ప్రజలకు అందరికీ ఆ దేవుడు ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని రాంచరణ్ యాదవ్ తెలిపారు

ఇప్పుడు వరకు ఋషి శృంగ మహాముని స్వామి వారి ఆశీర్వాదంతో ఎనిమిది వారాలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు

## ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో మరువ వంకలో చురుగ్గా పూడిక తీత పనులు



అనంతపురం, ఆగష్టు 23 (అనంత ప్రభ)

అనంతపురం కూటమి యమ్.యల్.ఏ.ఆదేశాల మేరకు నగరంలో గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. మరువ వంక, నడిమి వంకలో పూడిక లేకుండా చూడాలని ఆదేశించారు. మరువ వంకలో పిచ్చి మొక్కలు పెరిగిపోవడం, పూడిక ఎక్కువగా ఉండటంపై స్పందించారు. ముందు జాగ్రత్త చర్యలుగా పూడికతీత పనులు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో ప్రస్తుతం మ–రువ వంకలో పూడిక తీత పనులు వేగవంతంగా సాగుతున్నాయి. మురుగునీటితో పాటు వర్షపు నీరు పెద్ద ఎత్తున వచ్చినా ప్రవాహానికి ఇబ్బంది లేకుండా పనులు చేస్తున్నారు. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి అధికారుల ద్వారా పర్యవేక్షిస్తున్నారు

## నేడే వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యవర్గసమావేశం



కూడేరు, ఆగష్టు 23 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కేంద్రం యందు వికలాంగుల హక్కుల పోరాటం కోసం ఆగష్టు 24వ తేదీన జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసినట్లు వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న విలేకరుల సమావేశం యందు తెలియజేశారు.

ఆదివారము ఉదయం10:30 గంటలకు అనంతపురం జిల్లా కేంద్రంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ నందు వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యవర్గ సమావేశం అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందనికావున జిల్లాలో ఉన్నటువంటి వి హెచ్ పి ఎస్ జిల్లా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశముఖ్య ఉద్దేశం, రాష్ట్ర ఎన్డీఏ కూటిమి ప్రభుత్వంచేపట్టినవికలాంగులపెన్షన్లరద్దువిరమించుకోవాలని రీ వెరిఫికేషన్ నిలుపుదల చేసి

యధావిధిగపెన్షన్లుకొనసాగించాలని.ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,భవిష్యత్తు నిర్ణయాలు సమావేశంలో తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు కావునజిల్లాలోఉన్న, వి హెచ్ పిఎస్,నాయకులుకార్యకర్తలుముఖ్య నాయకులు అందరూ హాజ–రుకావాలనిపిలుపునిచ్చారు.

## విద్యార్థి జె.గౌతమ్ జాతీయ సాహస శిబిరానికి ఎంపిక




రాయదుర్గం, ఆగష్టు 23 (అనంత ప్రభ)

స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం (బీఎస్సీ) విద్యార్థి జె.గౌతమ్ జాతీయ సాహస శిబిరానికి ఎంపికయ్యాడు. ఈ మేరకు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కె.లక్ష్మీనారాయణ శుక్రవారం వెల్లడించారు. జాతీయ పర్వతారోహణ సంస్థ ఆధ్వర్యంలో అరుణాచల్‌ప్రదేశ్‌లో దిరాంగ్ గ్రామంలో అడ్వెంచర్ స్పోర్ట్స్ పై ఎన్‌సీసీ క్యాడెట్లకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిబిరానికి తమ కళాశాలలోని ఎన్‌సీసీ యూనిట్‌కు చెందిన గౌతమ్ ఎంపిక కావడంతో ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు, తోటి విద్యార్థులు అభినందించి, వీడ్కోలు పలికారు.

## ఉచిత ఇసుక సరఫరా

అనంతపురం, ఆగష్టు 23 (అనంత ప్రభ)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం పకడ్బందీగా అమలు కావాలని కలెక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం తన కార్యాలయంలో సంబంధిత శాఖలు, ఏజెన్సీల ప్రతినిధులతో మాట్లాడారు. వినియోగదారులకు ఉచిత ఇసుక అందుతుందా? లేదా? అన్న దానిపై నిరంతరం నిఘా ఉంచాలని కలెక్టర్ అన్నారు. ఇసుక ధరలపై ప్రజాభిప్రాయం తీసుకోవాలని, ఉచిత మాటున ఇతర ప్రాంతాలకు తరలించే ప్రక్రియకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఇసుక రేవులు ఉన్న ప్రాంతాల్లోని వీఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి, గనుల సిబ్బందితో కలిపి వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేసుకోవాలన్నారు.

పేదల ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. శనివారం రెవెన్యూ భవన్‌లో గృహ నిర్మాణ అధికారులు, ఇంజినీరింగ్ సహాయకులు, వార్డు అమినిటీ కార్యదర్శులతో మాట్లాడారు. ఇంటి నిర్మాణాలను త్వరగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. దశల వారీగా బిల్లులు ఇస్తున్నారా? లేదా అని ఆరా తీశారు. బిల్లుల చెల్లింపులో ఆలస్యం చేయొద్దని,య అక్రమాలకు పాల్పడినట్లు రుజువు తేలితే చర్య తప్పదన్నారు.







# సమ్మర్‌లో ఈ కోల్డ్ కాఫీలతో బరువు తగ్గడం ఖాయం..

కాఫీ.. ఉదయాన్నే ఇది గొంతులో పడనిదే చాలా మందికి చాలా పనులు అవ్వవు. అంతలా దీనికి అడిక్ట్ అయిపోతారు. ఓ రకంగా ఇది స్ట్రెస్ బస్టర్ చాలా మందికి. దీనిని తాగడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. అయితే, ఏదైనా ఎప్పుడు, ఎలా, ఎంత తీసుకోవాలో అలానే చేయాలి. లేకపోతే రిజల్ట్స్ తేడా కొడతాయి. ఇప్పుడు ఈ సమ్మర్‌లో నార్మల్ కాఫీ కాకుండా, వెయిట్ తగ్గించే వెయిట్ లాస్ గురించి తెలుసుకుందాం.

కోల్డ్ కాఫీ..


ఈ కాఫీని కొద్ది మంది ఇష్టపడతారు. అయితే, సమ్మర్‌లో వేడిని తగ్గించి రిఫ్రెష్‌గా ఫీల్ అయ్యేందుకు కాఫీ లవర్స్ నార్మల్ కాఫీ బదులు దీనికి షిఫ్ట్ అవుతారు. దీనిని తాగడం వల్ల ఓ మైనస్ పాయింట్ ఏంటంటే.. ఇది క్యాలరీలను అమాంతం పెంచుతుంది. అయితే, అలా కాకుండా ఈ రుచిని ఆస్వాదిస్తూనే.. బరువు తగ్గాలంటే కొన్ని స్పెషల్ కాఫీల గురించి మీరు తెలుసుకోవాల్సిందే.

కోల్డ్ బ్రూయింగ్..

ఈ కాఫీ గింజలను గది ఉష్ణోగ్రత కంటే తక్కువగా ఉన్న నీటిలో 20 గంటల కంటే ఎక్కువసేపు ఉంచి తయారు చేస్తారు. దీనిని ఇంట్లోనే ఈజీగా ఎలా చేయాలంటే మీరు చేయాల్సిదిల్లా 1:12 నిష్పత్తితో రాత్రి నీటిలో కాఫీ గింజలను ఉంచి వాటిని మిక్సీ పట్టండి. దీనిని మీరు ఓ కేజి వరకూ చేసుకుని ఫ్రిజ్‌లో కూడా పెట్టుకోవచ్చు. దీనిని తీసుకుని కాఫీలా చేసుకుని పాలు లేకుండా. తీపి కోసం షుగర్, బెల్లం పొడి, తేనె వేసుకోవచ్చు. అయితే లేకుండా తాగితే బెటర్. ఒక వేళ తాగలేమనుకుంటే కాస్తా తక్కువ పరిమాణంలో షుగర్ ఆల్టర్నేటివ్స్ వేసి కొద్దిగా నిమ్మరసం వేసుకుని తాగండి. దీని వల్ల బరువు తగ్గుతారు.

దాల్చిన చెక్క కాఫీ..

దాల్చిన చెక్కలో ఎన్నో గుణాలు ఉన్నాయి. అవి బరువుని ఈజీగా తగ్గిస్తాయి. కప్పు బ్లాక్ కాఫీకి ఎస్ప్రెస్సో షాట్, చిటికెడు దాల్చిన చెక్క పొడి కలపండి. దీని వల్ల ఫ్యాట్‌ని కరిగించే కాఫీని తయారు చేసుకోవచ్చు. దీని వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దాల్చిన చెక్కలోని యాంటీ ఆక్సిడెట్స్ కెఫిన్‌తో కలిసి బరువు తగ్గించడాన్ని స్పీడ్‌గా చేస్తుంది.



ఐస్డ్ కాఫీ..

మీరు ఇంట్లోనే ట్రై చేసే ఈజీ కాఫీల్లో ఇది ఒకటి. ఓ గ్లాస్ తీసుకుని అందులో కొద్దిగా ఐస్, నీరు కలపండి. దీనిలో నురుగు రావడానికి మరోగా గ్లాస్ అటు ఇటు తిప్పండి. చివరగా ఇందులో లో ఫ్యాట్ బాదం మిల్క్, ఏదైనా స్వీటనర్‌ని కొద్దిగా కలిపి ఆస్వాదించడమే.

మిల్క్ ఐస్డ్ లాటే..

ఐస్డ్ లాటే అనేది బెస్ట్ సమ్మర్ ఎస్ప్రెస్సో డ్రింక్. ఇది లో ఫ్యాట్ మిల్క్, స్ట్రాంగ్ ఎస్ప్రెస్సో కాంబినేషన్. ఇది ఐస్, లో ఫ్యాట్ మిల్క్ కాంబినేషన్. ఇందుకోసం మీకు మీరు లో ఫ్యాట్ మిల్క్‌లో కొద్దిగా ఐస్ వేసి దాని పై దానిని రెండు గ్లాసులతో అటు ఇటుగా అంటూ నురగ వచ్చేలా చేయండి. దీనిలో కొద్దిగా ఎస్ప్రెస్సో షాట్స్ వేసుకోవచ్చు. దీనిపై మీరు వెనీలా, కారమెల్, హాజల్ నట్ కూడా వేసుకుని ఆస్వాదించడమే. ఇలా ఇంట్లోనే ఈ కాఫీలను త-యారు చేసి హాట్ సమ్మర్‌ని కూల్‌గా మార్చేసుకోండి.

లెమన్ కాఫీ..

ఇప్పుడు కప్పు తాజాగా త-యారు చేసిన కాఫీకి కొద్దిగా నిమ్మరసం, దాల్చిన చెక్క పొడి కలపండి. ఈ మూడింటి కాంబినేషన్ మెటబాలిజంని ఇంప్రూవ్ చేసి ట్యాక్సిన్స్ బయటికి పంపించి బరువు తగ్గేలా చేస్తుంది.

# ఇంట్లోనే ఈ వర్కౌట్స్ చేస్తే ఈజీగా బరువు తగ్గుతారు..



వర్కౌట్ చేయడం అంటే జిమ్‌కి వెళ్ళాలి. టైమ్ స్పెండ్ చేయాలి. ఆ టైమ్‌కే వెళ్ళాలని బాధపడతారు కొంతమంది. అలా కాకుండా హాయిగా ఇంట్లోనే మీకు వీలున్న టైమ్‌లో వర్కౌట్ చేస్తే బావుంటుంది. ఫిట్‌నెస్ గోల్ రీచ్ అయినట్లే.. ఇవి చేయడం వల్ల బరువు కూడా తగ్గుతారంటే.. ఎగిరి గంతేయరు. మరి అలాంటి వర్కౌట్స్ ఏంటి? బరువు తగ్గేందుకు ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలో చూద్దాం.

**బరువు తగ్గించే వర్కౌట్స్..**

కొన్ని వర్కౌట్స్ ఇంట్లోనే చేయొచ్చు. వీటి వల్ల బరువు తగ్గుతారు. అందులో స్క్వాట్స్, లంజ్, పుష, పుల్ ఇలా చాలా ఉన్నాయి. ఇందులో చాలా వరకూ కూడా ఎలాంటి ఎక్విప్‌మెంట్స్ లేకుండానే చేయొచ్చు. వీటితో బరువు తగ్గొచ్చు. వీటితో పాటు కొద్దిగా వాకింగ్. గార్డెనింగ్, పోషకాహారం తినడం వంటివి చేయడం వల్ల త్వరగా తగ్గుతారు.

**స్క్వాట్స్..**

స్క్వాట్స్ చేయడం వల్ల కాళ్ళు, తొడ భాగంలోని కొవ్వు తగ్గుతుంది. తుంటి, మోకాళ్ళను ఒకేసారి కిందకి వంచడం ద్వారా చాలా వరకూ కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఇందులోనూ క్వాడ్రిస్స్, హామ్ స్ట్రింగ్స్, గ్లుట్స్, అడిక్టర్స్, కోర్ అనే వేరియేషన్స్ ఉంటాయి. కిందకి బాడీని వంచి నిలబడడం వల్ల పొజిషన్ మెరుగ్గా మారి మంచి రిజల్ట్ ఉంటుంది.

**హింగ్..**

కల్ట్.ఫిట్ ఫిట్‌నెస్ ట్రైనర్ స్ఫూర్తి ప్రకారం.. ఈ వర్కౌట్ చేయడం వల్ల తొడలను ముందుకు వంచి మోకాళ్ళని గట్టిగా ఉంచుతాం. దీని వల్ల మీ గ్లూట్స్, హామ్ స్ట్రింక్, కోర్ ఇన్వాల్వ్ అవుతుంది. దీని వల్ల ఆ భాగంలోని కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అది విధంగా వంగడం వల్ల మీ నడుము నొప్పులు వంటివి కూడా తగ్గుతాయి.

**లంజెస్..**

ఇవి స్క్వాట్స్, బెండ్‌లను కలిపి చేసే వర్కౌట్. దీనిని చేయడం వల్ల కాళ్ళ కండరాలు నిమగ్నమవుతాయి. ఈ వర్కౌట్ చేయడానికి తక్కువ బలం అవసరం. దీనిని చేయడం వల్ల మెట్లు ఎక్కడ, పై భాగాల్లో నడవడం వంటి పనులను ఈజీగా చేసుకోవచ్చు. ముఖ్యంగా, ఓ కాలుతో ముందుకి స్ట్రెచ్ చేయడం, తొడ భూమికి సమాంతరంగా ఉండే వరకూ స్ట్రెచ్ చేయడం వంటివి ఉంటాయి.

# వెన్న ఎక్కువ రోజులు ఫ్రెష్‌గా ఉండాలంటే ఇలా చేయండి..

వెన్నని మనం చాలా వంటల్లో వాడతాం. టిఫిన్స్, కర్రీస్, టాపింగ్.. ఇలా వెన్నని రకరకాలుగా వాడతాం. ఇలాంటి వెన్న ఫ్రెష్‌గా ఉంటనే రుచిగా ఉంటుంది. అలా కాకుండా అది రుచిగా ఉండదు. అలా కాకుండా ఉండాలంటే మీరు దానిని సరిగ్గా స్టోర్ చేసుకోవాలి. అందుకోసం ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం.

ఫ్రిజ్‌లో పెట్టడం..

ఈ టిప్ మాకు తెలియదా అనుకోకండి. చాలా మంది దీనిని బయటే స్టోర్ చేస్తారు. అలా చేసినప్పుడు ఆక్సిడైజ్డ్ అవుతుంది. దీంతో రుచి, ఆకృతి, రంగు మారుతుంది. దీంతో వెన్న పాడవుతుంది.

నిజానికి ఇతర డెయిరీ ప్రొడక్ట్స్‌లా కాకుండా వెన్నలో ఎక్కువ కొవ్వు పదార్థం, తక్కువగా నీటి కంటెంట్ ఉంటుంది. దీంతో బ్యాక్టీరియా అంతగా పెరగదు.

బయట స్టోర్ చేయాలనుకుంటే..

ఫ్రిజ్‌లో పెడితే కాస్తా గట్టిగా మారుతుందనకుంటే మొత్తం వెన్నని ఫ్రిజ్‌లో పెట్టి మీకు అవసరమైనంత పరిమాణంలో మాత్రమే వెన్నని తీసుకుని బయట పెట్టండి. అది అయిపోయాక మళ్ళీ కొద్దిగా బయటికి తీయండి.

ఎండ తగలకుండా..

అదే విధంగా, వెన్నని ఎండ తగలకుండా చూసుకోండి. సాల్టెడ్ వెన్నని త్వరగా వాడుకోవడం కోసం రూమ్ టెంపరేచర్‌లో ఉంచితే ఎండ తగలకుండా చూసుకోండి. దీని వల్ల వెన్నలో బ్యాక్టీరియా పెరగదు. అదే విధంగా,వెన్న త్వరగా కరిగిపోతుంది. కాబట్టి దీనిని స్టౌకి కూడా దూరంగా ఉంచండి.

కంటెయినర్స్..

అదే విధంగా.. వెన్నని అల్యూమినియం ఫాయిల్‌తో చుడతారు. ఇలా చేయొద్దు. ఇలా చేస్తే త్వరగా ఆక్సీకరణ చెందుతుంది. దీనిని గాలి చొరబడని కంటెయినర్‌లో ఉంచండి. దీని వల్ల వెన్నని సరిగ్గా స్టోర్ చేసుకోవచ్చు.



బటర్ పేపర్..

చాలా వరకూ వెన్న కొనేటప్పుడు బటర్ పేపర్‌లో వస్తుంది. దీనిని అలానే ఉంచండి. దీని వల్ల వెన్న రుచి అలానే ఉంటుంది.

ఒకవేళ ఇంట్లోనే చేస్తే దానిని మీరు ఫ్రిజ్‌లో పెట్టి గట్టిగా మారాక బటర్ పేపర్‌లో చుట్టూ స్టోర్ చేయండి. ఇలా కూడా బటర్‌ని స్టోర్ చేయొచ్చు.

ఇది మరువొద్దు..

అదే విధంగా, వెన్నని ఎక్కువ రోజులు స్టోర్ చేయాలంటే మాత్రం కచ్చితంగా ఫ్రిజ్‌లోనే స్టోర్ చేయాలి. అప్పుడే సంవత్సరం వరకూ తాజాగా ఉంటుంది. ఈ విషయాన్ని అస్సలు మరువొద్దు.

మిక్సర్లో గ్రౌండింగ్ సామర్థ్యం బ్లేడ్ల మీదే ఆధారపడి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, నాణ్యత ఉన్న బ్లేడ్స్ సెలెక్ట్ చేసుకోండి. బ్లేడ్స్ స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారు చేసినవి అయితే మంచిది. వాటి అంచులు పదునుగా ఉండాలి. అంతేకాకుండా, మిక్సర్ కింద.. రబ్బరైజ్ చేశారో లేదో టెస్ట్ చేసుకోండి, దాని కారణంగా అది జారిపోదు.

# పసుపుతో ఇలా చేస్తే నల్లని పెదాలు ఎర్రగా మారతాయి..



వారానికి ఒకటి, రెండు సార్లు ఫిజికల్ ఎక్స్‌ఫోలియేటర్ వాడడం.
రోజు బయటికి వెళ్ళే ముందు మీ పెదాలపై సన్‌స్క్రీన్ రాయడం.
పొగత్రాగే అలవాటు ఉంటే దానిని దూరం చేసుకోవాలి. దీని వల్ల పెదాలు నల్లగా మారతాయి.
అదే విధంగా, పెదాలను కొరకడం, నొక్కడం వంటివి చేయొద్దు. దీని వల్ల హైపర్ పిగ్మంటేషన్ వంటి సమస్య వస్తుంది.

**ఇంటి చిట్కాలు..**

అలానే పిగ్మంటెడ్ లిప్స్ సమస్యకి ఇంటి చిట్కాలు కూడా చెక్ పెడతాయి. అందుకోసం.. రాత్రి పడుకునే ముందు నిమ్మకాయని కట్ చేసి జ్యూస్‌ని పెదాలనపై నిదానంగా అప్లై చేయండి. మరుసటి రోజు ఉదయం, మీ పెదాలను చల్లని నీటితో కడగాలి. దీనిని రెగ్యులర్‌గా చేస్తే 30 రోజుల్లో సమస్య తగ్గుతుంది.

నిమ్మతో పాటు చక్కెర..



అదే విధంగా నిమ్మచెక్కని చక్కెరలో అది కొద్ది మీ పెదాలను స్క్రబ్ చేయండి. కాసేపటి గోరువెచ్చని నీటితో క్లీన్ చేసుకోండి.

నిమ్మలోని బ్లీచింగ్ ఏజెంట్ నలుపుదనాన్ని దూరం చేస్తుంది. దీని వల్ల పెదాలు చక్కగా కనిపిస్తాయి. అయితే చక్కెర గరుకుదనం పెదాలకి ఇబ్బంది లేకుండా చూసుకోవాలి. గట్టిగా రుద్దకూడదని గుర్తుపెట్టుకోండి.

గ్లిజరిన్‌తో..




అదే విధంగా.. ఒకటిన్నర టీ స్పూన్ తేనె, 1 టీ స్పూన్ తేనె, 1 టీ స్పూన్ గ్లిజరిన్ మూడింటిని బాగా కలిపి పెదాలపై రుద్ది.. మరుసటి రోజు మీ పెదాలను నీటితో క్లీన్ చేయండి.

పసుపు..

పసుపు కూడా నల్లని పెద్దాలను ఎర్రగా మారేలా చేస్తుంది. ఇందుకోసం..

2 స్పూన్ పాలు..పసుపు..

రెండింటిని కలిపి పేస్ట్‌లా చేయండి. దీంతో పెదాలపై రుద్దండి. ప్యాక్ ఆరిపోయాక చల్లని నీటితో కడిగి మాయిశ్చరైజర్ అప్లై చేయండి.

కొబ్బరి నూనె..

కొబ్బరినూనెని మాయిశ్చరైజర్‌లా వాడొచ్చు. దీనిని పగటిపూట, రాత్రుళ్ళు కూడా పెదాలపై రాయొచ్చు.

రోజ్ వాటర్..




ఆరు చుక్కల తేనెకు రెండు చుక్కల రోజ్ వాటర్ కలపండి. ఈ మిశ్రమాన్ని పెదాలకు రోజుకి మూడు నుంచి నాలుగా సార్లు అప్లై చేయండి. రాత్రి పడుకునే ముందు ఇలా చేస్తే బెస్ట్ రిజల్ట్ ఉంటుంది.

డాక్టర్‌ని సంప్రదించడం..

ఇవన్నీ చేశాక కూడా సమస్య పరిష్కారం కాకపోతే మీ ఫ్యామిలీ డాక్టర్‌ని కలవండి. మిమ్మల్ని పరిక్షించాక వారు మీకు తగిన ట్రీట్‌మెంట్‌ని సూచిస్తారు.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-ువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉ-ంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉ-ంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉ-ంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి-ప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com